# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ ఆదివారం, 31 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 32 పేజీలు 08 వెల : 6/-


## బీసీలకు 42 శాతం
# రిజర్వేషన్ల అమలుకు జీవో

**2018 పంచాయతీరాజ్ చట్టానికి సవరణ**

- పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల సవరణ బిల్లులు ఆమోదించిన మంత్రివర్గం
- రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించి గవర్నర్ ఆమోదానికి సంపాలని నిర్ణయం
- బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనకు వీలుగా బిల్లులు రూపొందించిన సర్కారు
- వరద నష్టంపై నేడు జిల్లా కలెక్టర్లు, మంత్రులతో సీఎం సమీక్ష
- కేబినెట్ భేటీ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు పొన్నం, పొంగులేటి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : రిజర్వేషన్లపై 50% గరిష్ట పరిమితి ఎత్తివేసి పంచాయతీరాజ్, పురపాలక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వే షన్లు కల్పించేందుకు వీలుగా రూపొందించిన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల సవరణ బిల్లులను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్ర శాసనసభలో ఈ రెండు బిల్లులను ఆమోదించి రాష్ట్ర గవర్నర్ ఆమోదం కోసం పంపాలని నిర్ణయించింది. సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన శనివారం శాసనసభ కమిటీ హాల్లో సమావేశమైన కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అనంతరం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు.

**బీసీ కోటా పెంపునకు అడ్డంకిగా నాటి బిల్లులు:** బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు కల్పించేందుకు గత మార్చిలో శాసనసభలో రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్కు పంపించగా, ఆయన ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించడంతో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. రిజర్వేషన్లపై 50% సిటింగ్ విధిస్తూ 2018లో పంచాయతీరాజ్ చట్టానికి, 2019లో మున్సిపల్ చట్టానికి నాటి సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సవరణ బిల్లులు బీసీ రిజర్వేషన్ల పెంపునకు అడ్డంకిగా మారాయని విమర్శించారు. నేపథ్యంలో రిజర్వేషన్లపై 50% సిటింగ్ ఎత్తివేసేందుకు గత మంత్రివర్గ సమావేశంలో ఆర్డినెన్సును ఆమోదించి గవర్నర్కు పంపించగా, ఆయన వాటిని సైతం ఆమోదించకుండా. రాష్ట్రపతికి సిఫారసు చేశారని చెప్పారు. మరోవైపు పంచాయతీరాజ్ ఎన్నికలను సెప్టెంబర్. 30లోగా పూర్తి

మిగతా 6లో..



# అసెంబ్లీ నేడు ఒక రోజే

**వర్షాకాల సమావేశాలు నేటితో ముగించాలని నిర్ణయం**

**బీఏసీ సమావేశంలో ప్రతిపాదించిన రాష్ట్ర ప్రభుత్వం**

**ఆదివారం సభ ముందుకు 'కాళేశ్వరం'పై జస్టిస్ పిన్ ఘోష్ కమిషన్ పోర్టు.. చర్చ**

**ఆ తర్వాత స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేతకు సంబంధించిన బిల్లులు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు రెండోరోజు ఆదివారంతోనే ముగించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. పలు జిల్లాల్లో వర్ష బీభత్సం, గణేశ్ నిమజ్జనం తదితరాల నేపథ్యంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే కొద్ది విరామం తర్వాత మళ్లీ సమావేశాలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు శనివారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ అధ్యక్షతన జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) భేటీలో ప్రభుత్వం ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తో పాటు బీజేపీ, ఎంఐఎం పార్టీలు కూడా కనీసం 15 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని కోరినట్లు తెలిసింది. ఆ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించక పోవడంతో భేటీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ పూర్తి నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు సమర్పిస్తారు. దీనిపై చర్చ అనంతరం పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులపై కూడా సభలో చర్చిస్తారు. స్థానిక సంస్థలతో పాటు మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లకు సంబంధించి ఉన్న గరిష్ట పరిమితిని ఎత్తివేస్తూ సవరణలు ప్రతిపాదిస్తారు.

మిగతా 4లో..

# ఓట్ల చోరీని అడ్డుకుంటాం

**ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ రిగ్గింగ్ పాల్పడకుండా..ఇండియా బ్లాక్ కూటమి పోరాటం చేస్తుందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఈసీ ఓట్ల చోరీ ఉదంతాన్ని ప్రజలకు తెలియజేయడానికి ఆయన ఓటర్ అధికార్ యాత్రకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ యాత్ర భోజ్పూర్ పరిధిలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాళ్లు మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని, హర్యానాలో అదే పని చేశారని, ఎంపీ ఎలక్షన్స్ కూడా ఓట్ల చోరీకి తెరలేపారని ఆరోపించారు. కానీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ తెరలేపారని, కానీ దాని మేము అడ్డుకుంటున్నామన్నారు. అదే విధంగా తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ.. ఓటర్ అధికార్ యాత్రను చూసి బీజేపీ నేతలు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ యాత్రతో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం డీలాపడిపోయిందని సెటైర్లు వేశారు. వారు చేయగలిగినదంతా చేస్తున్నారు, మేము వాళ్లు చేసే ప్రతి పని మీద నిశితంగా దృష్టి సారిస్తున్నాము. వారు ఎంత ప్రయత్నించినా, వారు బీహార్లో తిరిగి అధికారంలోకి రాలేరు" అని యాదవ్ మీడియా సమావేశంలో అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన ఓటరు అధికార్ యాత్ర 20 జిల్లాల్లో 1,300 కి.మీ.లకు పైగా ప్రయాణించి సెప్టెంబర్ 1న పాట్నాలో ముగుస్తుంది. పలు రోజుల నుంచి కొనసాగుతున్న యాత్రకు రోజురోజుకు ప్రజాదరణ పెరిగిపోతుంది. యాత్ర కొనసాగుతన్న ఆయా ప్రాంతాల ప్రజలు రాహుల్కు బ్రహ్మరథం పడుతున్నారు.



## అది పిసి ఘోష్ కాదు..
# పిసిసి ఘోష్ కమిషన్

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : అసెంబ్లీ సమావేశాల్లో తమకు మాట్లాడే అవకాశం ఇస్తే వ్యవసాయ విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు వ్యవసాయ సంక్షేమానికి కెసిఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల తొలిరోజే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ శాసనసభ లోపల, వెలుపల బిఆర్ఎస్ ఆందోళనలతో హోరెత్తించింది. కెటిఆర్ నాయకత్వంలో గన్పార్క్ దగ్గర యూరియా కోసం బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్సిలు ఖాళీ యూరియా బస్తాలను ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 'గణపతి బప్పా మోరియా.. కావాలయ్యా యూరియా', 'రేవంత్ దోషం.. రైతన్నకు మోసం' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. ప్రజల కష్టాలు, రైతుల సమస్యలపై చర్చించడానికి కనీసం 15 రోజుల పాటు లేదంటే అంతకంటే ఎక్కువ రోజులు అసెంబ్లీ నిర్వహించినా చర్చలో పాల్గొనడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాలతో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల గురించి గానీ అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఇవ్వాలన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా తాము స్పష్టమైన సమాధానం చెబుతామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వేసింది పిసి ఘోష్ కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పిసిసి ఘోష్ కమిషన్ అని ఎద్దేశా చేశారు. రాష్ట్రంలో తీవ్రమవుతున్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలని పేర్కొన్నారు. అసమ్మతి ఎంఎల్ఎల అంశంలో స్పీకర్ తీసుకునే నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని తెలిపారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్

**క్యాబినెట్ ఆమోదం**

**జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ల నియామకంపై సుప్రీంకోర్టు అభ్యంతరం**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల విషయంలో తెలంగాణ క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసు కుంది. ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ల నియామకాన్ని ఇటీవల సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన క్యాబినెట్ భేటీలో ఇదే కోటాలో తిరిగి కోదండరాంతో పాటు కొత్తగా అజారుద్దీన్ పేరును క్యాబినెట్ ఖరారు చేసింది.

# నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించండి




2లో..

TIMES OF VARTHA (31-08-2025)_times of varha main (13-2).qxd 8/31/2025 4:33 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
31-08-2025



## కన్నుల విందుగా వినాయక చవితి ఉత్సవాలు



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

మండలంలో గణేష్ మండపాల దగ్గర సంస్కృతి కార్యక్రమాలు,అన్నదాన కార్యక్రమాలు ,పాటలు పోటీలు,ఆటల పోటీలతో సందడిగా మారినవి.మతాలు,కులమతాలకు అతీతంగా ,అన్ని ప్రాంతాల వారు వినాయక చవితి పండుగ దినాన్ని చక్కటి వాతావరణం లో వినాయక చవితి మొదటి రోజు ప్రకృతి అనుకూలించక భారీ వర్షాలు ఉన్నప్పటికీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమాలు నిర్వహించారు. నాగులవంచ బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్య నారాయణ ,జొన్నలగడ్డ మల్లేశ్వరి ,తోట సత్యం, జల్లా వేలాద్రి, ధర్మపురి వీర కోటి, కంది మల్ల నాగేశ్వరరావు, పాటు నిర్వాహకులు అయినాల గోవిందరావు, బెంగళూరు బేకరీ ఎస్ ఏ రక్షిత్, పేర బోయిన సతీష్ ,మంద నిక్లేష్, ఎస్ కే నాగుల మేర, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,జొన్నలగడ్డ సాయి,కంచర్ల పూర్ణచంద్రరావు,బిళ్ళ కంటి గోపి, దుగ్యాల బసవయ్య , బిళ్ళ కంటి వంశీ, వినోద్ , కామిశెట్టి కోటి ,ఆళ్ల గోపి ,అన్నవరపు వెంకటేష్,మేకల నవీన్ ఎస్కే అన్వర్ ,గంధం వంశీ,పేర బోయిన మహేష్, వడ్డెబోయిన వీరబాబు,కందిమల్ల మహేష్,ఎస్.కె అమిద్ ,ఎస్కే అకీమ్,ఎస్ కె నాగుల మేర ,రాజస్థాన్ జోగయ్యతదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన గుండ్ల యాకోబు మాదిగ



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

మధిర నియోజకవర్గం స్థాయి బోనకల్ నిర్వహించిన వికలాంగుల సన్నాహన సమావేశానికి హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ తో చింతకాని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు గుండ్ల యాకోబు మాదిగ కలిశారు.గ్రామంలోని పెండింగ్ ఉన్న పెన్షన్ లిస్టును కృష్ణ మాదిగ కి అందించారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

శనివారం పాతర్లపాడు గ్రామంలో సిపిఎం ,సిపిఐ, బిఆర్ఎస్ పార్టీ ల ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా ఉద్దేశించి సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శులు మడిపల్లి గోపాలరావు మాట్లాడ ఉదయం నుండి గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించడం జరిగిందని ,సర్వేలో గ్రామంలో పారిశుద్ధ్యం మొత్తం పడకేసిందని ఎస్సీ కాలనీలో చాలా ఇళ్లల్లోకి వరద నీరు వచ్చిందని కనీసం బ్లీచింగ్ కూడా జల్లేవారు లేరని గ్రామపంచాయతీ కార్యదర్శి కూడా చూడటం లేదని మురికి నీళ్లలోనే జీవనం కొనసాగిస్తున్నారు .గ్రామంలో దోమల మందు కూడా పిచికారి చేయడం లేదు చెత్త ట్రాక్టర్ తిరగక చాలా రోజులవుతుంది గ్రామంలో వీధిలైట్లు వెలగడం లేదు సరిపడా కరెంటు స్తంభాలు కూడా గ్రామంలో బజార్లలో లేకుండా పోయాయి. గ్రామంలో అంతర్గత రోడ్లు ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఉన్నచోట నడవడానికి అక్కడ ఉన్నటువంటి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కనీసం వర్షాకాలంలో పారిశుద్ధ్యం మీద దృష్టి పెట్టకపోతే ప్రజలు అనేక రోగాలు బారిన పడతా ఉన్నారు డెంగ్యూ మలేరియా లాంటి కేసులు కూడా వస్తా ఉన్నాయి ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు . తక్షను అధికారులు స్పందించి శానిటైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు ఇంకా గ్రామంలో అనేకమంది నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. . ఇల్లు ఇవ్వండి అని పేదలు అడిగితే మీరు కాంగ్రెస్ కండువా కప్పు కుంటే మీకు ఇల్లు ఇస్తామని చెప్తున్నారు అని చెప్పి ప్రజలు చెప్పారు. ఇది సరైన పద్ధతి కాదు చాలామంది పూరి గుడిసెల్లో రేకులల్లో వరద నీటిలో నివసిస్తున్నారు .వారికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు సామి నేని అప్పారావు,సిపిఐ నాయకులు తాళ్లూరు యాదగిరి ,మండెపూడి కృష్ణారావు ,కాట బత్తిన వీరబాబు ,దారెల్లి రమేష్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నెల్లూరు వెంకటేశ్వర్లు, మున్నా రామ కోటయ్య, పంగా గోపయ్య ,ఓపెన బోయిన అచ్చయ్య ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ పోగ్రామ్

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ప్రిన్సిపల్ జోనతాన్ బాబు అధ్యక్షతన హెల్ప్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం డిస్టిక్ హెల్ప్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కరుణాకర్ విద్యా ర్థులను ఉద్దేశించి మాటాల్డుతూ విద్యార్థిలు తమ యొక్క గోలను నిర్ధారించుకోవాలని ఆగోలుకు అనుగుణంగా కష్టపడి క్రమశిక్షణతో ఆగోల్ ను రీచ్ కావాలని గోల్ కూడా చిన్న గోల్డ్ నుంచి పెద్ద గోల్ కి వెళ్లే విధంగా దృశక్కల్పంతో విద్యార్థులు తయారు కావాలని తెలియజేశారు. హరిత హారం లో భాగంగా కళాశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎసపి ఓ అంతోటి.తిరుపతి రావు, లైబ్రరీయన్ మోహన్ అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంత, పద్మావతి, రామకృష్ణ, రాజేందర్, ప్రేమ్ కుమార్ రెడ్డి,ఎ యు ఎం కృష్ణ, ఆఫీస్ మదర్, జస్వంత్, బుజ్జమ్మ, అరుణ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించండి

### జిల్లా కేంద్రంలో ప్రారంభమైన పీడీఎస్‌యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ప్రభుత్వాలు తక్షణమే ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలని, నూతన విద్యా విధానాన్ని, యుజిసి నూతన ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మార్క్స్ భవన్లో శనివారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా పీడీఎస్యు సంస్థగత చిహ్నమైన బిగి పిడికిలి జెండాను పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వి శ్రీకాంత్ ఆవిష్కరించగా, అనంతరం అమరవీరుల సంతాప తీర్మానాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు ప్రవేశపెట్టారు. అనంతరం తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పిట్ల సరిత ప్రారంభ ఉపన్యాసం చేయగా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ నూతన జాతీయ విద్యా విధానం పై బోధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలకులు విద్యను వ్యాపార సరుకుగా మార్చారని , దేశంలోని కుటుంబాలు వారి సంపాదనలో 80 శాతాన్ని విద్య పైన ఖర్చు పెడుతున్నారని తెలిపారు. ఐదేళ్ల కాలంలో విద్యలో హిందూ మత జోక్యం పెరిగిందని, సామాజిక లౌకిక విలువలు లోపించాయని ఆరోపించారు. విద్యా సామాజిక మార్పుకు ఇరుసుగా పనిచేస్తుందని, అలాంటి విద్య యొక్క లక్ష్యాన్ని పాలకులు మారుస్తున్నారని దుయ్యబట్టారు. 72 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో 74 శాతం మాత్రమే అక్షరాస్యత ఉన్నదని, పురాతన భారతీయ పురాణాల పైన ఆధారపడి నూతన జాతీయ విద్యా విధానాన్ని రాసినట్లు చెప్పుకుంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో వర్ణ వ్యవస్థ ఆధారిత విద్యను అమలుపరుద్దామని ఉవ్విళ్లురుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం దేశంలో 10 లక్షల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దేశ జీడీపీలో 2.5 శాతం మాత్రమే విద్యకు నిధులు కేటాయించారని ఈ చర్య ఆమోదయోగ్యమైనది కాదన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి మ్యానిఫెస్టోలో విద్యకు రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రకటించి, దానిని వారే ఉల్లంఘించారని మండిపడ్డారు. మరోవైపు ప్రభుత్వ విద్యారంగాన్ని బాగుపరుస్తామని చెప్పి శ్రీచైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేని ప్రభుత్వ పాఠశాలలు 5వేలకు పైగా ఉన్నాయని , విద్యుత్తు సదుపాయం లేని పాఠశాలలు 5400, ప్రహరీ గోడ లేని పాఠశాలలు 13000, అలాగే 4వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నట్లు వివరించారు. విశ్వవిద్యాలయాలకు సరైన బడ్జెట్ కేటాయింపులు లేక విద్యార్థులు అసౌకర్యాల మధ్య విద్యనభ్యసించ లేకపోతున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, పీడీఎస్‌యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎం శ్రీనివాస్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్ కుమార్, పీడీఎస్‌యు జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ కుమార్ మధు, రాజేశ్వర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు గౌతమ్ కుమార్, మస్తాన్, నవీన్, అజ య్ ,తిరుపతి, శ్రీను, రానా ప్రతాప్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రెడ్డి చరణ్, డి శ్రీనివాస్, దీపాలక్ష్మి, ఝాన్సీ, వివి ధ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతుల తిప్పలు

### ఎమ్మార్వో ఆఫీస్ ముందు రైతుల ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిది(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులు తమ పంట పొలాలకు సరిపడ యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రైతులు మాట్లాడుతూ యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూ లైన్ లో నిల్చుని ఉండాల్సిన పరిస్థితి నెలకొందనీ, అయినప్పటికీ పంట పొలాలను సరిపోవు యూరియా ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తం చేసినారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ దయానందుకు మెమొరండము సమర్పించినారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు మాట్లాడుతూ ప్రైవేటు ఫెర్టిలైజర్ షాపులలో యూరియా ఉన్న రాలేదని, యూరియాకు ఏదో ఒక పురుగు మందుల లింకు పెట్టి, వారికి తెలిసిన వారికి ఇస్తున్నారు తప్ప మాలాంటి చిన్న రైతులకు యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అగ్రికల్చర్ అధికారులు స్పందించి యూరియాను సొసైటీలో ఎక్కువ ఉండే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి బి ఆర్ఎస్, బిజెపి , సిపిఐ పార్టీలు సంఘీభావం తెలిపినారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య. జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, బిజెపి నాయకులు గాజుల మహేందర్, సిపిఐ నాయకులు రామస్వామి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# వృద్ధులా,వికలాంగుల పెన్షన్లు పెంచాల్సిందే

### నియోజకవర్గం సన్నాహక సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్

### భారీ ఎత్తున తరలివచ్చిన వృద్ధులు, వికలాంగులు వితంతువులు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ల పెంపు అంశం విస్మరించబడిందని విమర్శలు వస్తున్నాయనీ,ఆరు గ్యారెంటీల్లో భాగంగా పెన్షన్ పథకం కొనసాగుతున్నప్పటికీ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన పెంపు హామీ ఇప్పటికీ నెరవేరలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రేవంత్ ప్రభుత్వం పై అసంతృప్తి వ్యక్తం చేశారు, శనివారం ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లోపం కారణమని ప్రభుత్వం చెప్పుకుంటున్నప్పటికీ ప్రజలు నమ్మకం కోల్పోతున్నారని భావిస్తున్నారన్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని,ప్రత్యేకంగా దివ్యాంగుల,వృద్ధుల పెన్షన్ పెంపు తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే, మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టారు. సమాజంలోని బలహీన వర్గాలకు, ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గిరిజనులు, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు ఆర్థిక భరోసా కల్పించడం ఈ పథకం ఉద్దేశం. అంతక ముందు నుంచే పెన్షన్ సౌకర్యం ఉన్నప్పటికీ తక్కువగా లబ్ధి పొందేవారనీ, ప్రారంభంలో వృద్ధులు,వితంతువులు రూ.200 నుంచి రూ.1000, దివ్యాంగులకు నెలకు రూ.500 నుంచి రూ.1500 వరకు పెంచారు. రెండో సారి 2019 సంవత్సరంలో వృద్ధులు, వితంతువులకు రూ.1000 నుంచి రూ. 2000 వరకు.. దివ్యాంగులు రూ.1500 నుంచి రూ.3000 వరకు పెంచారన్నారు,ఇక 2023 సంవత్సరంలో దివ్యాంగులకు రూ.3000 నుంచి రూ.4000 వేలకు పెంచారని,వృద్ధులు,వితంతువులకు రూ.2000 నుంచి రూ.4000 వరకు పెంచుతామని ప్రకటన చేశారు కానీ,ప్రభుత్వం మారడంతో ఆ హామీ అమలు కాలేదన్నారు,తమ ప్రభుత్వం వస్తే అమలు చేస్తామని అంతే కాకుండా దివ్యాంగులకు ఏకంగా రూ.6 వేలు ఇస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షులు ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ ఊసేలేకుండా పోయిందని వెంటనే పెన్షన్ల పెంపు జరగాలని మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మునిగ బాబురావుకు సన్మానం

టైమ్స్ అఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని తిరుమలాపురం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుంకర స్వాతి అధ్యక్షతన సమావేశమైన ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గ్రామస్తులు ,విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు రిటైర్ అవుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిగ బాబురావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వేలాది మంది విద్యార్థులను తయారు చేసి ,నిరాడంబర జీవితాన్ని గడిపిన బాబురావును ప్రశంసించారు . ఎవరితో విభేదాలు లేకుండా పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి కృషి చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా పిఆర్టియు మాజీ అధ్యక్షులు ఎన్ కృష్ణమోహన్ జిల్లా ఎస్టియు మాజీ అధ్యక్షులు వేముల మాధవరావు, మండల విద్యాశాఖ అధికారి ఎస్ రామారావు, నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంవో వీరపనేని శ్రీనివాసరావు ,మాజీ సీఎంఓ ఎలగందుల రాజశేఖర్,మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఊదారపు నాగేశ్వరరావు, తోటకూరి శ్రీనివాసరావు ,ప్రభాకర్ రెడ్డి, జలీల్ పాషా ,సుచరిత,ఎమ్మార్సీ సిబ్బంది సైదులు ,సి ఆర్ పి పద్మజ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయుడు గౌతమ్ నిర్వహించారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
31-08-2025


# సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలు అందించడం అభినందనీయం

**నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట.**

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)




సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ ల నందు పని చేస్తున్న కోదాడ పట్టణ 2వ ఎస్ఐ లింగయ్య, స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ భిక్షం, తిరుమలగిరి ఏఎస్ఐ నర్సయ్య, తుంగతుర్తి హెడ్ కానిస్టేబుల్ గోపి నాయక్ గార్లు ఈరోజు ఉద్యోగవిరమణ పొందినారు. ఈ సందర్భంగా ఉద్యోగవిరణ పొందుతున్న పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ ఐపిఎస్ గారు ఘనంగా సన్మానించారు, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను ఎస్పి గారు అభినందించారు, క్లిష్టమైన పోలీసు ఉద్యోగ విధుల నిర్వహణలో గృహిణిగా భర్తకు సహాయ సహకారాలు అందించడంలో భార్య సేవలు విలువైనవి అన్నారు. ఇంటిని, పిల్లలను ప్రయోజకులను చేయడంలో బార్య పాత్ర కీలమైనది అన్నారు. జీవిత ప్రయాణంలో సంపూర్ణ సంతోషకరమైన ఉన్నత కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అని పిల్లలు ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల కలను సాకారం చేయాలి, వారికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరు కుంటున్నాము అని తెలిపినారు. రిటైర్మెంట్ అనేది వయస్సు కే కానీ మనసుకు కాదు నచ్చిన పనిలో కృషి చేయాలని అన్నారు. అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధు వులు మాట్లాడుతూ విధులలో అంకిత భావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, క్రింది స్తాయి సిబ్బందితో కలుపుకుని పోయేవారు అని తెలిపినారు.. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు మాట్లాడుతూ తోటి ఉద్యోగుల, ఉన్నతాధికారుల సహ కారంతో, కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో విలువైన పోలీస్ సేవలను అందించానని బావోద్యోగానికి గురైయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏవో మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్,కుటుంభం సభ్యులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో అన్నదానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వినాయక నవరాత్రి మహోత్సవాలను పురస్కరించు కొని రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద శనివారం అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి రామగుండం పోలీస్ కమిష నర్ అంబర్ కిషోర్ ఝా,డిసిపి ఏ భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణా కర్‌లు ముఖ్య అతిధులుగా హాజరు కాగా, మంథని డివిజన్ హ్యాండ్ క్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ, గోదావరిఖని బాలల సంరక్షణ ఆశ్రమంలోని పిల్లలకు సిపి అంబర్ కిషోర్ ఝా స్వయంగా భోజనం వడ్డించి, అనంతరం వారితో అధికారులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ,మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్,ఏఓ శ్రీనివాస్,వివిధ విభాగాల ఇన్స్పెక్టర్లు,ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, శేఖర్ మల్లేశం,ఆర్ ఎస్ఐ లు,స్పెషల్ పార్టీ సిబ్బంది,ఏఆర్ సిబ్బంది,సిపిఓ పాల్గొన్నారు.

# పోగుల చిన్నయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.

పట్టణంలోని దీపక్ నగర్ కు చెందిన పోగుల చిన్నయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం దీపక్ నగర్ లోని చిన్నయ్య నివాసంలో సొసైటీ ఆధ్వర్యంలో నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ, చిన్నయ్య గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారని తెలిపారు. పేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రజాసేవా వెల్ఫేర్ సొసైటీ వారికి ఏదో రకంగా సహాయం చేస్తుందని స్పష్టం చేశారు. బిర్లా ఓపెస్ పెయింట్స్ మేనేజర్ భరత్ కుమార్తె లౌక్య యాంసాని జన్మదినాన్ని పురస్కరించుకొని చిన్నయ్య కుటుంబానికి తోడ్పడు అందించిన భరత్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, చిన్నారి లౌక్య యాంసానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, సభ్యులు ఎండి జావిద్ పాషా, పట్టణ కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, లక్ష్మణ్, సొసైటీ సభ్యులు ఎండి జావిద్ ఖాన్, మధుకర్ లు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో పట్టణ యువకుడి ప్రతిభ

**జాతీయస్థాయిలో నాలుగు పథకాలు కైవసం**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో పట్టణానికి చెందిన యువకుడు పేగంబరం విష్ణు మంచి ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయిలో నాలుగు పథకాలు కైవసం చేసుకున్నాడు. పట్టణంలోని జీకే జిమ్ లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, జీకే జిమ్ కోచ్ యజమానులు పేగంబర్ విష్ణు ను అభినందిస్తూ, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ, హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయస్థాయి ఐసిఎన్ బాడీ బిల్డింగ్ పోటీల్లో పట్టణంలోని జీకే ఫిట్నెస్ యూనిసెక్స్ జిమ్ లో శిక్షణ తీసుకున్న విష్ణు నాలుగు పథకాల సాధించాడని తెలిపారు. నేటి యువతకు విష్ణు మార్గదర్శకుడని, యువత ఫిజికల్ ఫిట్నెస్ పై దృష్టి సాధించాలని, భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విష్ణు మాట్లాడుతూ, జీకే ఫిట్నెస్ హబ్ యూనిసెక్స్ జిమ్ తోనే మంచి ఫిట్ నెస్ సాధించి, బాడీ బిల్డింగ్ లో పతాకాలు సాధించానని, ఈ సందర్భంగా జిమ్ యజమానులు బింగి రాజన్న, వినయ్ కుమార్, శివ లను ఎస్ఐ అభినందించారు. అదేవిధంగా బెల్లంపల్లి ఏసిపి కార్యాలయంలో ఏసిపి ఏ రవికుమార్ నిజం యజమాని వినయ్ ని అభినందించారు.

# అల్లు అరవింద్‌కు మాతృ వియోగం

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి, దివంగత అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. వృధ్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే కనకరత్నమ్మ అల్లుడు అయిన చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ, కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. రామ్‌చరణ్ మైసూర్ నుంచి, అల్లు అర్జున్ ముంబయ్ నుంచి హుటాహుటిన హైదరాబాద్‌కు వచ్చేశారు. కనకరత్నమ్మ మరణ వార్త తెలుసుకున్న అల్లు అరవింద్ సన్నిహితులు, పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలియజేశారు. పలువురు సినీ ప్రముఖులు అల్లు అరవింద్‌కు ఇంటికి విచ్చేసి కనకరత్నమ్మ భౌతిక కాయానికి పూలతో నివాళులర్పించారు. ఇక కోకాపేటలోని అల్లు అరవింద్ వ్యవసాయ క్షేత్రంలో అల్లు కనకరత్నమ్మ అంత్యక్రియలు జరిగాయి. అంతకుముందు మెగా,- అల్లు కుటుంబాల అశ్రు నయనాల మధ్య ఆమె అంతిమ యాత్ర జరిగింది.

# వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఫిజికల్ ఐడియాథాన్

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇన్నోవేషన్ ఫర్ తెలంగాణ యూత్ (ఐ4టివై) 2.0, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఫిజికల్ ఐడియాథాన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ జిల్లా మేనేజర్ సాయికుమార్, ఐ4టివై ప్రాజెక్టు మేనేజర్ బాలు ప్రవరాఖ్య, హెడ్ హెల్డ్ హై ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి హాజరై ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక ఆవిష్కరణలు, సరళమైన జీవితానికి అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధిలో నూతన ఆవిష్కరణలు ప్రాధాన్యమని, ప్రజా ప్రయోజనకర ఆవిష్కరణల ద్వారా అవసరాలు సమకూర్చడంతో పాటు వనరులను పొదుపుగా వినియోగించుకోవచ్చని, సమాజానికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ద్వారా సృష్టించిన ఆవిష్కరణలను అమలు చేసే విధానాన్ని వివరించడం, ఆవిష్కరణలను అమలు చేయడం కొరకు చేపట్టవలసిన విధానాలను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయమని, ఇందులో ఎంపికైన ఆవిష్కరణలను రూపొందించిన ఆవిష్కర్తలకు 6 నెలలు శిక్షణ అందించి ప్రజా ప్రయోజనకరంగా వ్యాపార అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగం చేయడం కంటే ఉపాధిని సృష్టించి మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి 160 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 140 మంది హాజరయ్యారని తెలిపారు. ఐడియాథాన్ కార్యక్రమంలో 18 నుండి 35 సంవత్సరాల వయసు గల యువత, అధ్యాపకులు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు వినూత్న ఆవిష్కరణలను సిద్ధం చేసి వ్యవస్థాపక విద్య అభివృద్ధి చేసేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లాకు చెందిన మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు దినేష్ కార్తీక్ టీం తయారు చేసిన ప్రోటో టైపు ఆవిష్కరణలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో ముందుకు సాగాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బ్రిటిష్ పాలన నుండి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతో మంది మహానుభావులు అలుపెరుగని పోరాటం చేశారని, ఎంతోమంది తమ ప్రాణాలను సైతం తృణపాయంగా అర్పించి స్వాతంత్ర్య పోరాటంలో పాల్పంచుకున్నారని,అటువంటి మహనీయుల అడుగుజాడల్లో నేటి యువత ముందుకు సాగాలని మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుత సింగరేణి సెక్యూరిటీ గార్డ్ రాజేష్ పివ్వాల్, ఆయన సతీమణి రాణి పివ్వాల్ లు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆయన నివాసంలో శనివారం కనైలాల్ దత్తా 137వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హాజరు కాగా, వారితో కలిసి రాజేష్ పివ్వాల్, ఆయన సతీమణి రాణి పివ్వాల్ దంపతులు కనైలాల్ దత్తా చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ,ఎందరో వీరుల బలిదానం ఫలితమే నేటి మన స్వతంత్ర భారతదేశమని తెలిపారు. కనైలాల్ దత్తా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న జుగంతర్ గ్రూపుకు చెందిన ఒక భారతీయ జాతీయవాది అని, ఆయన పశ్చిమ బెంగాల్‌లోని చందన్‌నగర్‌లో ఆగస్టు 30, 1888లో జన్మించారని వివరించారు. సత్యేంద్రనాథ్ బోస్‌తో కలిసి, 1908 ఆగస్టు 31న అలీపూర్ సెంట్రల్ జైలులోని జైలు ఆసుపత్రిలో బ్రిటిష్ వారికి అనుకూలంగా ఉన్న నరేంద్రనాథ్ గోస్వామి హత్యకు బ్రిటిష్ వారు ఆయనను దోషిగా నిర్ధారించగా, అదే సంవత్సరం నవంబర్ లో ఆయనను ఉరితీశారని తెలిపారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోని, ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు జావిద్, సభ్యులు నక్క శ్రీహరి, వలస శ్రీ చరణ్, లావణ్య లు పాల్గొన్నారు.

# భక్తి మార్గంతోనే శాంతి, సౌభ్రాతృత్వం

**మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాస్ రావు**

**అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ వినాయకుని దర్శించుకున్న ఆర్డీవో**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

భక్తి మార్గంతోనే సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం నెలకొంటుందని మంచిర్యాల ఆర్డీఓ జి శ్రీనివాస్ రావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వంద ఫీట్ల రోడ్డు లో గల అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణనాథుని కి మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాస్ రావు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం ఆవరణంలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో సుమారు 3వేల మందికి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వయంగా భక్తులకు స్వయంగా వడ్డించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, సమాజంలో ప్రతీ ఒక్కరూ భక్తి మార్గంలో పయనించి,సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు చేస్తున్న సేవలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు మాట్లాడుతూ, సమాజ సేవ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, సిబ్బంది ఆర్డిఓ శ్రీనివాస్ రావును శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు, సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఓటమితో కుంగిపోకుండా గెలుపు అనే గమ్య స్థానానికి చేరుకోవడానికి అహర్నిశలు కృషి చేయాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ తెలిపారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం నిర్వహించిన అండర్ 12 మినీ హ్యాండ్ బాల్ బాల బాలికల ఉమ్మడి ఆదిలాబాద్ జట్టు ఎంపికలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఓటమి గెలుపునకు నాంది అని, ఓటమెరిగిన జీవితంలో కిక్కు ఉండదని తెలిపారు. గెలుపుతో గర్వం పెరిగే అవకాశం ఉందని, ఓటమితో వచ్చేటువంటి క్రమశిక్షణ, పట్టుదల లతో గెలుపు చిరకాలంగా ఉంటుందన్నారు. గెలుపు కోసం సరైన క్రమశిక్షణతో కూడిన సాధన అవసరమని తెలిపారు. ఈ సెలక్షన్లో ఎంపికైన మినీ అండర్ 12 బాలబాలికలు ఆగస్టు 31న హైద్రాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఎంపికల్లో జిల్లా తరపున పాల్గొంటారన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి ఎంపికైన వారిలో బాలికల విభాగంలో ఎస్ గంగుబాయి, కే మౌనిక, ఎస్ వైష్ణవి, ఏ పార్వతి, ఎస్ జయశ్రీ, సహస్ర మోక్షిత లు కలరు. అదేవిధంగా బాలుర విభాగంలో ఓ సాత్విక్, రిత్విక్ వర్మ, కే జోషువా, జీ ప్రణయ్, డి వంశీ, కె పార్థు లు కలరు. ఈ కార్యక్రమంలో పిఈటి టి రాధారాణి, పిడి జి సంతోష్, కోచ్ అరవింద్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (31-08-2025)_times of varha main (13-2).qxd 8/31/2025 4:34 AM Page 4



# వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలి

# వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

### బిజెపి రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గానికి తక్షణమే వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. శనివారం నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా వ్యవసాయాధికారి ఛత్రూ నాయక్ ను కలిసి, రైతు సమస్యలు వివరించి, వినతి పత్రం అందజేశారు.రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ,జిల్లాల్లో దళారులు కృత్రిమంగా సృష్టించిన ఏరియా కొరత వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారుల సమన్వయ లోపం వలన జిల్లాలో రైతులకు యూరియా కష్టాలు వచ్చాయని ఆరోపించారు. రైతులకు యూరియా దొరక్క, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు దళారులతో కుమ్మక్కై కృతియ యూరియా కొరత సృష్టి స్తున్నారని, కృత్రిమ యూరియా కొరత సృష్టించిన దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిజెపి నాయకులు ఎనగందుల కృష్ణ మూర్తి, మాధ వరపు వెంకట రమణ రావు, జోగుల శ్రీదేవి, బియ్యాల సతీష్ రావు, గడ్డం స్వామి రెడ్డి, అమిరిశెట్టి రాజ్ కుమార్, బొలిశెట్టి అశ్విన్, కుర్ర చక్రి, కొట్టే ప్రసాద్, బొడ్డు తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

### వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

వరదతో ఇండ్లలోకి నీరు వచ్చి నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం తక్షణమే 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, రామ్ నగర్ లో శనివారం బిజెపి నాయకులు సందర్శించి, నీట మునిగిన ఇండ్లను పరిశీలించి, బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి డ్యాం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో వరద నీటిలో మంచిర్యాలలోని ఎన్టీఆర్ నగర్, రామ్ నగర్ లో వరద నీరు ఇళ్లలోకి చేరిందని తెలిపారు.గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో గత నాలుగు సంవత్సరాలుగా మంచిర్యాల పట్టణంలోని పలు ప్రాంతాలు బ్యాక్ వాటర్ లో మునిగి, ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, మంచిర్యాల ఎమ్మెల్యే ఆరు నెలల క్రితం కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఇప్పటివరకు పనులు మాత్రం ప్రారంభించలేదని ఆరోపించారు. వెంటనే వరదలతో నష్టపోయిన వారికి బాధితులకు 25వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, అదేవిధంగా వరద బాధితులకు శాశ్వత ఇల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమిరిశెట్టి రాజ్ కుమార్, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, బియ్యాల సతీష్ రావు, మేడికొండ శ్రీనివాస్, బింగి ప్రవీణ్, సత్యనారాయణ, బియ్యాల సతీష్ రావు, జయ రామరావు, ఆవిడపు రాజా బాబు, కంకణాల సతీష్, రాజబాబు, చిరంజీవి, దీపక్ లు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలుకు హాల్టింగ్ ఇప్పించినందుకు శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానందం యాదవ్, పిన్నింటి రఘునాథ్ రెడ్డి ల ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్ర పట్టణానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్, పిన్నింటి రఘునాథ్ రెడ్డి లు మాట్లాడుతూ, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల, సింగరేణి ప్రాంత ప్రజల సౌకర్యం కోసం వందే భారత్ రైలు మంచిర్యాల రైల్వే స్టేషన్లో హాల్టింగ్ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖతో చర్చలు జరిపి, హాల్టింగ్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి నరేష్ యాదవ్, రాగిడి రామిరెడ్డి, రాజన్న, వేణు, సంజీవ్, రాజ్ కుమార్, వెంకటరెడ్డి, సిద్దు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు తరలిన జిల్లా మాల మహానాడు నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

హైదరాబాద్ బోరబండలు నిర్వహిస్తున్న మాల మహానాడు రాష్ట్ర కమిటీ సమావేశానికి మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గజ్జలి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకులు శనివారం హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గజ్జెలి లక్ష్మణ్ మాట్లాడుతూ, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ల నాయకత్వంలో భవిష్యత్ కార్యాచరణ పై ఈ సమావేశంలో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ కు వెళ్లిన వారిలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాల్తపు శంకరయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి పైడిమల్ల నర్సింగ్, రాష్ట్ర నాయకులు బొజ్జ శరత్, జిల్లా కార్యదర్శి నాగుల దుర్గయ్య, జైపూర్ మండల అధ్యక్షుడు శీలం వెంకటేష్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు దాసరి రామన్న, యువజన అధ్యక్షుడు దాసరి అనిల్, నాయకులు కొక్కుల రమేష్ ను కలరు.

## కేకే ఓసిపిని సందర్శించిన కార్పొరేట్ జిఎంలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.

ఏరియాలోని కేకే ఓసిపి గనిని శనివారం కార్పొరేట్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ జిఎం సాయిబాబా, ఓసిపిఎస్ జిఎం సూర్యనారాయణరాజు, అండర్ గ్రౌండ్ మైన్స్ జీఎం రఘు రామారెడ్డి, జిఎం ఎంఎస్ రవి లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓసిపిలోని ఓబి కాంట్రాక్టర్ పనులు చేయకపోవడం వలన సింగరేణి సంస్థ తోనే ఓబి తీయడానికి ఎక్విప్మెంట్, మ్యాన్ పవర్ అధ్యయనం చేయడం కొరకు ఓసీపీని సందర్శించడం జరిగిందని తెలిపారు. దీనికి ఒక యూనిట్ అనగా ఒక షోవెల్, నాలుగు డంపర్ లతో కొత్త కాంట్రాక్టర్ వచ్చేవరకు సింగరేణి సంస్థనే ఓబీ అదేవిధంగా బొగ్గును తీయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, గని మేనేజర్ రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకట వంశీధర్ లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-





మండలంలోని పులిమడుగు గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం కొరకు శనివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, మండల తహ శీల్దార్ సతీష్ కుమార్, మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ లు ముఖ్య అతిథులుగా హాజరై, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో మండల ఎంపిఓ సత్యనారాయణ, ఏపీవో రబియా సుల్తానా, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా శనివారం మండల స్థాయిలో రాజకీయ పార్టీ నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ నుండి పేర్లు తొలగించండి

### మండల తహశీల్దార్ ఎంపీడీవో లకు వినతి పత్రం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

పట్టణానికి చెందిన కొందరు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ఓటరుగా నమోదు చేయించుకున్నారని. అటువంటి వారిని గుర్తించి, ఓటరు లిస్టుల నుండి వారి పేర్లు తొలగించాలని మండలంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, బిఎస్పి నాయకులు కోరారు. కోరారు. ఈ మేరకు శనివారం ఆయా పార్టీల ప్రతినిధులు మండల తహశీల్దార్ సతీష్ కుమార్, మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోతు నీలయ్య, బిఆర్ఎస్ నాయకులు వేల్పుల రవి,బిజెపి నాయకులు గిర్నాటి జనార్దన్,సిపిఐ నాయకులు కామెర దుర్గారాజ్, బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ లు పాల్గొన్నారు.

## అసెంబ్లీ నేడు ఒక రోజే

(మొదటి పేజీ తరువాయి)..

పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 (ఎ)కు సవరణల ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు మార్గం సుగమం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పీపీటీకి బీఆర్ఎస్ పట్టు : పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్కు తమకు అవకాశం ఇవ్వాలని బీఏసీ భేటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కోరారు. ఈ విజ్ఞాపనను పరిశీలిస్తానని స్పీకర్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇక కాళేశ్వరం నివేదికపై అసెంబ్లీలో జరిగే చర్చలో ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ పాల్గొనే అవకాశాలు కనిపించడం లేదు. అయితే సభలో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ ఇప్పటికే దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది. యూరియా కొరత, వరద బీభత్సం, విష జ్వరాలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలు తదితర ప్రజా సమస్యలపై చర్చించాలని బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ ప్రతిపాదించింది.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి రెవెన్యూ, పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు శాఖ, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్టిసి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, వైద్య ఆరోగ్యశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారులపై పశువుల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశువులను తరలించేందుకు జిల్లా కేంద్రంలో గోశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించడంపై కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ 2వ సారి పట్టుబడితే లైసెన్స్ రద్దు చేయాలని తెలిపారు. భవనాలలో సెల్లార్ ను పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించాలని, అద్దెకు ఇవ్వకూడదని తెలిపారు. జాతీయ రహదారి 63కి ఇరువైపులా షోల్డర్లు, వంతెనలు, కల్వర్టులకు పెయింటింగ్, క్రాస్-డ్రైనేజ్ వ్యవస్థ, నాలుగు వరుసల కాన్ఫిగరేషన్ నవీకరణ అంశాలపై పర్యవేక్షించాలని తెలిపారు. మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు - టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డుల ఏర్పాటు, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు. జిల్లాలోని జన్నారం మండలం పొనకల్, శ్రీరాంపూర్ ఆర్టిసి బస్టాండ్ లో బస్సులు రోడ్డుపై నిలుపడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బస్టాండ్ లోపలికి వెళ్ళి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల పట్టణం, మందమర్రి మండల కేంద్రంలోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిల వద్ద రోడ్లపై కూరగాయల విక్రయం ద్వారా వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల, బెల్లంపల్లి ఎసిపిలు ప్రకాష్, రవికుమార్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, రోడ్లు-భవనాలు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పోలీసు శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గొప్ప లక్ష్యంతో ముందుకు సాగాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

చదువుకునే విద్యార్థినిలు బాగా కష్టపడి చదివి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తమ కష్టాన్ని నమ్ముకోవాలని, సత్ప్రవర్తన కలిగి ఉండి గొప్ప లక్ష్యంతో ముందుకు సాగాలని సింగరేణి మహిళా జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ హీరాలాల్ ఉపాధ్యాయ సూచించారు. శనివారం మండలంలోని అందుగులపేట లో గల కళాశాల ఆవరణంలో జూనియర్, డిగ్రీ, పిజి కళాశాలల ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫ్రేషర్స్ డే పార్టీ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు ఆట పాటలతో ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల కరస్పాండెంట్ హీరాలాల్ ఉపాధ్యాయ మాట్లాడుతూ, సీనియర్లు, జూనియర్లు లాంటి ఎలాంటి విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి విద్యను అభ్యసించాలని, స్నేహపూర్క వాతావరణంలో ప్రతి సంవత్సరం ఫ్రేషర్స్ పార్టీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ర్యాగింగ్ లు చేయకూడదని సూచించారు. విద్యార్థినిలు క్రమశిక్షణతో మంచి చదువులు చదువుకొని, మంచి ఉద్యోగాలు సాధించి,ఉన్నత స్థానాలకు వెళ్లి, కళాశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థినీలు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
31-08-2025


# గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాలో లోపాలు...

## రాజకీయ పార్టీల అభ్యంతరాలు...

## అధికారుల స్పందన...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల సాధారణ ఎన్నికలు ఓటర్ల జాబితాలో అనేక లోపాలున్నాయని ఎడపల్లి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. శనివారం ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్, ఎంపీఓ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ అభిప్రాయాలను అధికారుల ముందుంచారు. ఈ సమావేశానికి మండలంలోని 17గ్రామ పంచాయతీలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నాయకులు హాజరయ్యారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను వారు అధికారులకు వివరించారు. ముఖ్యంగా, ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల ఓట్లు వేర్వేరు వార్డుల్లో నమోదయ్యాయని, చనిపోయిన వారి పేర్లు, ఆఊరిలో లేని వారి పేర్లు కూడా జాబితాలో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఎడపల్లి గ్రామ పంచాయతీలో ఇటువంటి తప్పులు 500కు పైగా ఉన్నాయని నాయకులు తెలిపారు. ఈ లోపాలను వెంటనే సరిదిద్ది, కొత్త జాబితాను తయారు చేయాలని వారు



అధికారులను కోరారు.

### స్పందించిన అధికారులు...

రాజకీయ పార్టీల నాయకుల అభ్యంతరాలపై ఎంపీడీవో, ఎంపీఓలు దృష్టి సారించారు. వెంటనే 17 గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని కార్యదర్శులను ఆదేశించారు. అభ్యంతరాలను స్వీకరించి, ఈనెల 31, సెప్టెంబర్ 1లోగా జాబితాను సవరించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో సహకరించాలని రాజకీయ పార్టీల నాయకులను కూడా అధికారులు కోరారు. తమ పార్టీ కార్యకర్తల ద్వారా ఆయా గ్రామాల్లో ఉన్న తప్పులను గుర్తించి, వాటిని సవరించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజయ్, పురం శేఖర్, ఇజాజ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కందగట్ల రాంచందర్, మల్లెపూల శ్రీనివాస్, జాగృతి నాయకుడు శ్రీధర్ గౌడ్, జంగం గంగాధర్, బీఆర్ఎస్ నాయకుడు షేక్ బాబా, చైతన్య, ప్యాట గంగాధర్, లక్ష్మణ్ గౌడ్, సమీ తదితరులు పాల్గొన్నారు.

# వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణకు చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

భారీ వర్షాల కారణంగా ఏర్పడుతున్న వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో, మాతా శిశు ఆసుపత్రి, రామ్ నగర్ ప్రాంతాలలో వరద పరిస్థితిని డిసిపి ఏ భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్, ఏసిపి ప్రకాష్, మండల తహశీల్దార్ రఫతుల్లా లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామన్నారు. ఎగువన ఉన్న ఎస్ఆర్ఎస్పి, కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని విడుదల చేయడంతో, జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా వరద నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల నుండి 27 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి, రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, నివాస ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలను తొలగించి, దోమల అభివృద్ధిని అరికట్టే దిశగా ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాలలో నీటి ట్యాంకులతో త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య శిబిరాలు నిర్వహించి, వైద్య సేవలు అందించడం



జరుగుతుందని తెలిపారు. వాగులు, నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున సమీప ప్రాంతాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయితీ శాఖల సమన్వయంతో ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం, సమాచారం అందించేందుకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736- 250501 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు అందుబాటులో ఉంటూ తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సుమన్ కుమార్

## సెప్టెంబర్ 1 నుంచి నిర్వహించే ఉద్యమ కార్యచరణ వినతి పత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డిని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలోని ఆయన ఛాంబర్ ఎంప్లాయిస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన కార్యాచరణకు అనుగుణంగా సెప్టెంబర్ 1 నుంచి జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉద్యమ కార్యచరణ, నిరసన కార్యక్రమాల వివరాలను తెలియజేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,



టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, కో చైర్మన్లు ఎల్. రమణ్ రెడ్డి, ధర్మేందర్, వైస్ చైర్మన్లు నేతికుంట శేఖర్, ప్రశాంత్, రమణాచారి, జమీల్ ఉల్లా, ఫైనాన్స్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులు చిట్టి నారాయణరెడ్డి, పోల శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్, మాణిక్యం, మంగమ్మ, శ్రీవేణి, గీతారెడ్డి, సునీల్, స్వామి, శ్రీనివాస్, రమేష్ తదితరులు హాజరైనారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

## రూరల్ నియోజకవర్గంలో వరద నష్టంపై సీఎంకు వివరణ

## వరద నష్టం అంచనా వేయాలని కలెక్టర్‌కు సిఎం ఆదేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



హైదరాబాదులో శాసనసభ సమావేశం అనంతరం సీఎం రేవంత్ రెడ్డిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన వరద నష్టం గురించి సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. సీఎం రేవంత్ రెడ్డితో నిజామాబాద్ జిల్లాలో, నిజామాబాద్ రూరల్ నియోజవర్గంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షం వల్ల పంటలు, రోడ్లు, విద్యుత్, కరెంటు స్తంభాలు, బ్రిడ్జ్ లు ఎంత నష్టం జరిగిందో సీఎంకు వివరించడం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖ, విద్యుత్ శాఖ, రోడ్ల భవనాలు శాఖ లు సమన్వయంతో పనిచేసి నిజామాబాద్ జిల్లాలో, నిజామాబాద్ రూరల్ నియోజవర్గంలో ఎంత వరద నష్టం జరిగిందో అంచనా వేసి సీఎంకు పంపాలని ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి రూరల్ నియోజకవర్గంలో జరిగిన ఆస్తి నష్టం, పంట నష్టం, రోడ్లు కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫర్ లు ధ్వంసం గురించి సీఎంకు వివరించారు. సిఎం సానుకూలంగా స్పందించి నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కు అన్ని శాఖల సమన్వయంతో వరద వల్ల పూర్తి నష్టాన్ని అంచనాలు వేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారని ఆయన అన్నారు. హైదరాబాదులో సోమవారం రోజు సీఎం జిల్లాలో జరిగిన వరద నష్టం పై కలెక్టర్లతో రివ్యూ చేస్తున్నారని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు.

# ఓల్డ్ ఏజ్ హోమ్‌లో షఫీక్ రెహమాన్ జన్మదిన వేడుకలు..

## - సుమారు 200 మందికి అన్నదానం

## - జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఓల్డ్ ఏజ్ హోమ్ సభ్యులు

## - సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వాదం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి కేపీహెచ్ బి కాలనీ సర్దార్ పటేల్ నగర్ లో గల గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్ లో సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ బాషా రెండవ కుమారుడు షఫిక్ రెహమాన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గీతాంజలి మోడల్ హై స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులకు షఫిక్ రెహమాన్ స్వీట్లు పంచిపెట్టి, ఆశీర్వాదం తీసుకున్నాడు. అనంతరం ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్న వృద్ధులు మధ్య కేక్ ను కట్ చేసి, 180 మంది వృద్ధులకు భోజనాలు వడ్డించి, స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్ శ్రీనివాస్ వృద్ధుల తరుపున బాలుడికి సుఖ సంతోషాలతో జీవించాలని రానున్న రోజుల్లో బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాషా కుమారుడు షారీఖ్ ఇక్బాల్, కుమార్తె మెహ్రూఖ్, సీనియర్ విలేకరులు క్రాంతికుమార్, నర్సింహా, హేమంత్ సాగర్, శ్యామ్ సుందర్ , బాల కృష్ణ, సద్దాం హుస్సేన్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## గణనాథులను దర్శించుకుని పూజాలో పాల్గొన్న...

# బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ గుడ్ సెట్ రోడ్ లో బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నిన్న రాత్రి జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న... బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, రాష్ట్ర కార్మిక నాయకుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గణనాధుని కోరడం జరిగింది...అలాగే తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకొన వలసిందిగా సూచించడం జరిగింది..ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అధ్యక్షులు, గురజాల రమేష్, బాలకృష్ణ, బాలు, కన్న. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది....

# నవజీవన్ నగర్ గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు.

## అన్నదానంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో గణేష్ మండపంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ కే రాజు పటేల్, కోశాధికారి దయానంద్, ఉపాధ్యక్షుడు రవీందర్, సీనియర్ అడ్వైసర్ సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సురేష్ సింఘానియా, ఆర్గనైజర్ సెక్రటరీ, ఆంజనేయులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు...

# గణేష్ మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



వినాయక చవితి సంధర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని మహాత్మాగాంధీ నగర్, రాజీవ్ గాంధీ నగర్, జయనగర్, సాయి నగర్ వెస్ట్, సాయి నగర్ ఈస్ట్ కాలనీ లల కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను సందర్శించి, గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని కార్పొరేటర్ గారు ప్రారంభించి వారి చేతులమీదుగా భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు, మహిళలు, భక్తులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ ప్రక్కన గల ఆదర్శ హిందీ విద్యాలయంలో బాల బాలికల కబడ్డీ పోటీలను ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు శ్యాంసుందర్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజస్థాన్ శిక్షా సమితి ప్రధాన కార్యదర్శి వల్లభ్ జీ సారడ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం ప్రముఖ జాతీయ హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తారని, వీరు మన దేశానికి ప్రపంచవ్యాప్తంగా హాకీ క్రీడాలో గత 40 సంవత్సరాల కిందటని స్వర్ణ పథకాలు అందించి భారతదేశ ఖ్యాతిని పెంపొందించారని, నేటి యువతకు ఆదర్శమని విద్యతోపాటు చదువు కూడా నేటి రోజులలో చాలా ప్రాముఖ్యమన్నారు. ముఖ్యంగా యువతకు మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం ఆటల వల్లనే లభిస్తుందని ప్రతి పాఠశాలలో ఆటలు నిర్వహించాలని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆటలు ఆడటానికి ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. తదనంతరం విజేతలకు ప్రశంస పత్రాలు మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గోవింద్ జవహర్, కోశాధికారి జుగల్ జాజు, కార్యక్రమ కార్య నిర్వహణ అధికారి రామ్ నారాయణ మాలు, సభ్యులు శ్రీరామ్ సోనీ, రాజ్ కుమార్ సుబేదార్, సతీష్ షా, జుగల్ సోనీ, రాజస్థానీ శిక్ష సమితి సభ్యులు వినయ్ సోనీ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఎస్సారెస్పీని సందర్శించిన కలెక్టర్

**వరద ఉద్ధృతిపై ప్రాజెక్టు అధికారులతో సమీక్ష**

**దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను శనివారం జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రిజర్వాయర్లో నీటిమట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టు కు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువన గల గైక్వాడ్, విష్ణుపురి ప్రాజెక్టులు, బాలేగాం, బాబ్లీ బ్యారేజీలతో పాటు నిజాంసాగర్, గడ్డెన్నవాగు, కౌలాస్ నాల, లెండి ప్రాజెక్టుల మిగులు జలాలు గోదావరి, మంజీర ద్వారా వచ్చి చేరుతుండటంతో ఎస్సారెస్పీకి వరద ప్రవాహం పోటెత్తుతోందని అన్నారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలతో పాటు దిగువన గల లోతట్టు గ్రామాల పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు, 80.5 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1084.5 అడుగులు, 58. 357 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని తెలిపారు. పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎగువ ప్రాంతాల నుంచి శనివారం మధ్యాహ్నం సమయానికి 4.90 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు. దీంతో 39 ఫ్లడ్ గేట్లతో పాటు వరద కాలువ, కాకతీయ, సరస్వతీ, లక్ష్మి మెయిన్ కెనాల్స్ ద్వారా దిగువకు 6 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని కలెక్టర్ వివరించారు. వరద ఉద్ధృతి వల్ల రిజర్వాయర్ ఎగువ భాగంలోని కందకుర్తి, హున్సా, కొప్పర్గా, హంగర్గా తదితర గ్రామాలను వరద నీరు చుట్టుముట్టిన నేపథ్యంలో బ్యాక్ వాటర్ ను తగ్గించేందుకు ఎస్సారెస్పీ ద్వారా పెద్ద ఎత్తున 6 లక్షల క్యూసెక్కుల పైచిలుకు నీటిని దిగువ గోదావరి లోకి విడుదల చేయడం జరుగుతోందని కలెక్టర్ వెల్లడించారు. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేసి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు వరద తీవ్రతను సమీక్షిస్తున్నామని అన్నారు. ప్రస్తుత లెవెల్ వద్ద నీటి నిల్వలను మెయింటైన్ చేస్తూ, ఎగువ నుండి వస్తున్న ఇన్ ఫ్లోకు అనుగుణంగా వరద జలాలను



దిగువకు విడుదల చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్సారెస్పీ దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేట, ఈత సరదా కోసం ఎవరు కూడా గోదావరి పరీవాహక ప్రాంతం వైపు వెళ్లకూడదని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కొడిచెర్ల, చాకిరియాల్, సావెల్, తడపాకల్, దొంచందా, గుమ్మిర్యాల్ గ్రామాల వద్ద ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని, ప్రాణ నష్టం వంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అప్రమత్తతతో కూడిన చర్యలు చేపడుతోందని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా, రోడ్ల పై నుండి వరద జలాలు ప్రవిహిస్తున్న మార్గాలలో ప్రతి చోట అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచి, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ ప్రజ్ఞాన్ మాల్వియా, ఎస్సారెస్పీ, ఇరిగేషన్ అధికారులు శ్రీనివాస్, రామారావు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# ఆపత్కాలంలో అండగా ఎంపీ అర్వింద్ ధర్మపురి

**అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు**

**నిత్యావసర కిట్ల పంపిణీ**

**ధన్యవాదాలు తెలిపిన ప్రజలు**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సిరికొండ, ధర్పల్లి, ఇందల్ వాయి మండలాల్లో వర్షాలు, వరదల కారణంగా తీవ్ర నష్టం జరిగింది. అయితే నిరాశ్రయులైన ప్రజలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి తన ఫౌండేషన్ ద్వారా అండగా నిలిచారు. వర్షాలు, వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తల చేతుల మీదుగా నిరాశ్రయులైన ప్రజలకు నిత్యావసర కిట్లను అందించారు. ఇలాంటి కష్టకాలంలో అండగా నిలిచిన ఎంపీ అర్వింద్ ధర్మపురికి ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు జీవో

(మొదటి పేజీ తరువాయి)..

చేయాలంటూ హైకోర్టు గడువు విధించిందని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఆధ్వర్యంలో ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ఇటీవల న్యాయ నిపుణులతో చర్చించిందని తెలిపారు. తాజాగా బీసీలకు 42% రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించిందని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించిందన్నారు. 50% సిలింగ్ ఎత్తివేసేందుకు వీలుగా ఆదివారం శాసనసభలో ప్రవేశపెట్టనున్న రెండు బిల్లుల ఆమోదానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గణ నాధుని సన్నిధిలో ప్రత్యేక పూజలు

**బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు...**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 డివిజన్ లోని రాజీవ్ గాంధీ నగర్ లో గుడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణేష్ మండపాన్ని సందర్శించి వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కమల ప్రసన్న నగర్ లో ఆకుల రమేష్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండపం లోని స్వామి వారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు. ఈ కార్యక్రమం లో ధనుంజయ్, గోపాల్, రమేష్, రాకేష్, వివేక్, ఇంతియాజ్, ఎలిజా, కౌశిక్, అజయ్, శివాజీ, శశాంక్, కౌశిక్ , బిఆర్ఎస్ కార్యకర్తలు, ఆయా కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు...

# గణ నాధునికి ప్రత్యేక పూజలు

**అన్న సమారాధనలో పాల్గొన్న రోజాదేవి రంగారావు..**



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని మాధవరం కాలనీ సంపద ఎంక్లేవ్ అపార్ట్మెంట్, కమల ప్రసన్న నగర్ లో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాల దగ్గర స్థానికులతో కలసి పూజలు చేసి అన్నదానం కార్యక్రమములో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...

# అధ్యాపకునిగా, ప్రిన్సిపల్‌గా సేవలు మరువలేనివి

**ఇంటర్ విద్యా అధికారి రవికుమార్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



ముప్పై సంవత్సరాల పాటు అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్ గా విజయానంద్ రెడ్డి సేవలు మరువలేనివని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. ఆర్మూర్ ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న విజయానంద్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయంలో శనివారం సాయంత్రం ప్రిన్సిపల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవి విరమణ సన్మానం చేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి మాట్లాడుతూ విజయానంద్ రెడ్డి అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్ గా ప్రత్యేక గుర్తింపును సాధించారని అన్నారు. శేష జీవితం కుటుంబ సభ్యులకు కేటాయించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవి కుమార్ తో పాటు ప్రిన్సిపల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిన్నయ, ఉపాధ్యక్షులు బుద్ధిరాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర విఠల్ తదితరులు కలిసి విజయానంద్ రెడ్డి నీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ సేవలు భేష్

**ప్రశంసించిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో నిజామాబాద్ జిల్లాలో వరద ప్రభావానికి లోనైన ప్రాంతాలలో ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అభినందించారు. జాతీయ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు కనబరచిన తెగువ, కృషి కారణంగా జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా నివారించగలిగామని అన్నారు. వరదల వల్ల జల దిగ్బంధంలో చిక్కుకుపోయిన ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో విపత్తు ప్రతిస్పందన దళాలు సాహసోపేతమైన కృషిని కనబర్చాయని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు ఆధునిక పరికరాలతో రక్షణ చర్యలు చేపట్టాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బోట్ల సహాయంతో పాటు ట్రాక్టర్లు, జేసీబీల ద్వారా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో విపత్తు ప్రతిస్పందన దళాలు ఎంతో గొప్పగా సేవలు అందించాయని అన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో నిజామాబాద్ జిల్లాలోని మంజీరా పరీవాహక ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయని గుర్తు చేశారు. ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు తెగిపోయి



వరద నీరు గ్రామాలలోకి వచ్చి చేరుతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం తక్షణమే అప్రమత్తమై విపత్తు ప్రతిస్పందన దళాల సేవలను వినియోగించుకుందని కలెక్టర్ తెలిపారు. సమాచారం అందించిన వెంటనే విపత్తు ప్రతిస్పందన దళాలు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని తక్షణ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయని అన్నారు. బోధన్ మండలం హంగర్గ గ్రామంలో వరదల్లో చిక్కుకున్న సుమారు 480 మందిని ఎన్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు రెస్క్యూ చేశాయని అన్నారు. అదేవిధంగా రెంజల్ మండలం కందకుర్తి వద్ద సీతారాం త్యాగి మహారాజ్ ఆశ్రమంలో వరదలలో చిక్కుకున్న 8 మందిని విపత్తు సహాయక బృందాలు ప్రాణాలకు తెగించి కాపాడారని, ఆశ్రమంలోని మూగ జీవాలకు కూడా అవసరమైన మేత, నీటి వసతిని సమకూర్చారని కలెక్టర్ వివరించారు. సాలూర మండలంలోని మందర్న, హున్సా, ఖాజాపూర్ గ్రామాలలో జలదిగ్బంధంలో చిక్కుకున్న 120 మందిని బోట్ల ద్వారా ఎస్.డీ.ఆర్.ఎఫ్, 7వ పోలీస్ బెటాలియన్ బృందాలు రక్షించాయని తెలిపారు. సుమారు 12 అడుగుల ఎత్తుతో కొనసాగిన వరద ప్రవాహ ఉద్ధృతిని దాటుకుని ప్రజలను సురక్షిత ప్రదేశాలకు చేర్చారని అన్నారు. ముత్యాల చెరువు తెగడంతో దర్పల్లి మండలం వాడి గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టగా, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందం హుటాహుటిన చేరుకొని సహాయక చర్యలు కొనసాగించిందని తెలిపారు. ఇదే రీతిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వరదలలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు చేరవేసేందుకు ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు సాహసోపేతమైన కృషిని కొనసాగించాయని కలెక్టర్ అభినందించారు.



# పంట నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**ప్రభుత్వాలు స్పందించకపోతే రైతు పోరాటం తప్పదు**

**ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలి**

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు నూర్జహాన్ డిమాండ్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / రుద్రూర్**



భారీ వర్షాలకు తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగం పంట నీట మునిగి పూర్తిగా నష్టపోయిందని ఈ విపత్తును కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు నూర్జహాన్ డిమాండ్ చేశారు. శనివారం రుద్రూర్ మండల కేంద్రంలోని భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను పార్టీ నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంట పొలాలతోపాటు, ఇండ్లు ధ్వంసమై నిరాశ్రయులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గుంతలు ఏర్పడిన రోడ్లకు మనమతులు చేపట్టాలని కోరారు. నష్టపోయిన నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు విగ్నేష్, ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, మండల కన్వీనర్ నెల్లూరి లక్ష్మణ్, నాయకులు భీమయ్య, అశోక్, భూమయ్య, కిరణ్, రెడ్డి, భూషణం, కుమార్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా స్థాయి యోగాసనా పోటీలు

**వివరాలు వెల్లడించిన అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**



నిజామాబాద్ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాస్థాయి జూనియర్, సబ్ జూనియర్ బాలబాలికల యోగాసన పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. బాల శేఖర్ తెలిపారు. ఈనెల 29న నిర్వహించాల్సిన ఈ పోటీలను ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వాయిదా వేస్తూ ఆ పోటీలను అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎకొండ ప్రభాకర్ నేతృత్వంలో ఈ నెల 31న ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బలో గల మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఇప్పటివరకు 120 మంది యోగ సాధకులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో మొత్తం సుమారు 200 మంది బాల బాలికలు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఉదయం 7 గంటలకు యోగాసనా పోటీలను ప్రారంభిస్తామన్నారు. నిజామాబాద్ ఏసిపి జి. బసవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభిస్తారన్నారు. ఇందులో పాల్గొనే యోగ సాధకులకు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తున్నామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్ అందజేయడంతో పాటు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యోగ సాధకులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలు సెప్టెంబర్ 5 నుంచి నిర్మల్ జిల్లాలో నిర్వహించబడతాయన్నారు. జిల్లా స్థాయిలో పాల్గొనే యోగ సాధకులు అంతా సకాలానికి హాజరై పోటీల విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగీత, రఘు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (31-08-2025)_times of varha main (13-2).qxd 8/31/2025 4:34 AM Page 7



## "పదవి విరమణ పొందిన పోలీసులకు వీడ్కోలు"

### ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**

పోలీసు శాఖలో సీఐగా, ఎస్సైగా, హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించి విరమణ పొందిన సందర్భంగా వారిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఘనంగా వీడ్కోలు పలికారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాద్ పోలీస్ శాఖలో ఆగస్టు 31న పదవి విరమణ నేపథ్యంలోని వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. డి. ఎల్లయ్య గౌడ్ (సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.ఆర్ నిజామాబాద్) పోలీస్ శాఖలో 43 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందారు. టి. నర్సింలు (సబ్ ఇన్స్పెక్టర్ సి.సి.ఆర్.బి నిజామాబాద్) పోలీస్ శాఖలో 42 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందారు. అదేవిధంగా ఎల్. యాకుబ్ రెడ్డి (హెడ్ కానిస్టేబుల్ 855 టాస్క్ ఫోర్స్ నిజామాబాద్) పోలీస్ శాఖలో 33 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా వీరికి పదవి విరమణ వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. వీరికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య చేతుల మీదుగా శాలువలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి సర్టిఫికేట్, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి, ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందన్నారు. మీరు డిపార్టుమెంట్ లో చేసిన సేవలు ఎంతో ఘనమీయమని, పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చినా మీకు ఎల్లవేళల సహాయపడుతామన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వర్తించి విరమణ పొందిన అనంతరం మీ కుటుంబ సభ్యులతో అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోళ్లు సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, ఆఫీస్ సూపర్డెంట్ లుశ్రీ శంకర్, బషీర్ అహ్మద్, షకీల్ పాషా, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిక్కనూర్ పి.హెచ్.సిని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రభు కిరణ్

**ట్కైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్**

బిక్కనూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని అన్ని జాతీయ కార్యక్రమాలు మరియు ఆరోగ్య శిబిరాలను డిప్యూటీ, డి ,ఎం హెచ్ ఓ, ప్రభు కిరణ్, మండల వైద్యాధికారి, హేమీమా, సూచించారు. ఆరోగ్య కేంద్ర పరిధిలోని గ్రామాల్లో జరిగే ఆరోగ్య శిబిరాన్ని మరియు బిసి, హాస్టల్లో ,మరియు సిద్ధ రామేశ్వర్ నగర్, లోని రెసిడెన్షియల్ హాస్టల్,విద్యార్థులను పరీక్షించే ఆరోగ్య శిబిరాలను సందర్శించి. ఆరోగ్య కార్యకర్తలు అందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని 24 గంటలు అందుబాటులో ఉండాలని వర్షాలు ఆగిపోయిన వెంటనే వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి అందరికీ ఆరోగ్య విద్యను అందించాలని కాచి , వడపోసిననీటిని తాగాలని, వేడి హార పదార్థాలు తినాలని. శరీర శుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు మొదల్కైన వాటి పట్ల జాగ్రత్త తీసుకోవాలని సూచించారు . గ్రామాల్లో భిక్కనూర్,రీయాబిటేషన్ ,సెంటర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల వైద్యాధికారి, హేమీమా , ఆర్, బి ఎస్, కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్, మనోజ్ కుమార్, ఆరోగ్య విస్తన్నాధికారి వెంకట్ రమణ, ఏఎన్ఎం, హేమలత, స్వరూప,ఆశ వర్కర్లు, హాస్టల్ సిబ్బంది , వైద్య సిబ్బందిపాల్గొన్నారు.



## కౌసల్య దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 టార్పాలిన్ల, పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

కౌసల్య దేవి ఫౌండేషన్ చైర్మన్ సహకారంతో బిక్కనూర్, మండల కేంద్రంలో అకాల వర్షానికి కురుస్తున్న కారణంగా బిక్కనూర్ (గిద్ద)పాత హరిజన వాడ, ప్యాట్ల, కుమ్మర గల్లీలో పెంకుటిల్లు లోకి నీరు వచ్చి చేరడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న పెద్ద బచ్చుగారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి తన సొంత ఖర్చుతో ప్రతి ఇంటికి, రైన్ ప్రూఫ్ టాపర్లు, పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో దప్పు రవి, ఎమ్మార్పీఎస్ శంకర్, లక్ష్మణ్, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ఉన్నారు. ప్రజలకుధైర్యంగానేను ఉన్నాను, మీకు తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు.



## నీటి ఉధృతికి కోతకు గురైన రోడ్డు, కలవట్లను పరిశీలించిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా బాన్సువాడ గ్రామీణ మండల పరిధిలోని కోనాపూర్ - సంగోజీపేట రహదారిలో ఉన్న బ్రిడ్జి వద్ద వరద నీటి ఉధృతికి కోతకు గురైన రోడ్డు కల్వర్టు, నీట మునిగి ఇసుక మేటలు వేసిన పంట పొలాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించి బాధితులకు అండగా ఉంటామని తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులున్నారు.

## కూలిపోయిన ఇళ్లను పరిశీలించిన కలెక్టర్..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ పట్టణంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మిక పర్యటన చేసి వర్షాల కారణంగా కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు. కూలిపోయిన ఇల్లు,విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న రోడ్లపై వెంటనే నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. నష్టపోయిన ఇళ్లకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఇల్లు కూలిపోయినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ కిరణ్మయి తాసిల్దార్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుతో పాటుతదితరులు, ఉన్నారు.

## బొర్లం క్యాంప్ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు ఆరోగ్య శిబిరం..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ గ్రామీణ మండలం బొర్లం క్యాంప్ గురుకుల బాలికల పాఠశాలతో పాటు కోనాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం నాడు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్యాలను పరిశీలించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు ఇమ్రాన్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట్ పి హెచ్ సి వైద్యులు ఇమ్రాన్, ప్రిన్సిపల్ సునీత, హెల్త్ సూపర్వైజర్ పాపా, ఎంఎల్ హెచ్పి హిమబిందు, హెల్త్ అసిస్టెంట్ అనురాధ తో పాటు ఆశా కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## వర్షం కారణంగా నష్టపోయిన కుటుంబాల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### -బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు....



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లా బాద్ మండలం పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో వర్షం కారణంగా నీట మునిగిన పంట పంట వివరాలను సేకరించి వారి తక్షణ సహాయంగా ఎకరానికి 25000 ఇవ్వాలీ, అదేవిధంగా వర్షం కారణంగా కూలిపోయిన ఇళ్లకు తొందరగా ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి, వారి కుటుంబాలకు కనీస అవసరమైనటువంటి నిత్యవసర సరుకులు ప్రభుత్వం అందించాలి. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సతీష్, గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ శంకర్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ , మండల ఉపాధ్యక్షులు శేఖర్, పేరక రాములు, రాజు, తదితరులు, పాల్గొన్నారు.

## చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఆనుకుని దిగువన గల పోచంపాడ్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ కేంద్రంలో చేప పిల్లల ఉత్పత్తి కోసం చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంబూషియా చేప పిల్లలను పెంచుతున్న ఫిష్ పాండ్స్ ను సందర్శించారు. గంబూషియా చేప పిల్లలను పెద్ద సంఖ్యలో పెంచాలని, దోమలు వృద్ధి చెందకుండా మురుగు నీటి కాల్వలు, నిలువ నీటి గుంతలలో ఈ చేప పిల్లలను వదలాలని కలెక్టర్ సూచించారు. ముందుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అన్ని వార్డులలో మురుగు కాలువలలో గంబూషియా చేప పిల్లలను వదలాలని, అనంతరం బోధన్, భీమ్గల్ మున్సిపాలిటీలలో కూడా వదిలేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా, పూర్తి లక్ష్యం మేరకు నాణ్యమైన చేప పిల్లల ఉత్పత్తి జరిగేలా చూడాలని, ఉత్పత్తి కేంద్రంలో పైప్ లైన్ లు, ఇతర మరమ్మత్తు పనులు వెంటనే చేయించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయ ప్రసాద్ కు కలెక్టర్ సూచించారు.

## వరద ముంపు ప్రాంతాలు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



సాలూర మండలంలోని హుంసా మంధర్నా, ఖాజాపూర్ గ్రామాలలో వరదతో దెబ్బతిన్న పంట పొలాలు రహదారులు ఇండ్లను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మూడు గ్రామాలలో దెబ్బతిన్న రోడ్ల పరిస్థితి, దెబ్బ తిన్న పంటపొలాలు మరియు ఇండ్లు వంటి సమస్యలను గౌరవ శాసనస భ్యులు సుదర్శన్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ లిఖిత, కాంగ్రెస్ నాయకులు బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, పి ఆర్ టి యు జిల్లా మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్తేపు శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్నా రవి, మాజీ ఎంపీటీసీ మరిగే శివకుమార్,ఖాజాపూర్ అశోక్,గాండ్ల రాజేశ్వర్, శివకాంత్, సోక్కం రవి, ప్రశాంత్, మూర్గే శంకర్,పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఉమ్మెడ బ్రిడ్జిని పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్

### నిమజ్జనం సందర్భంగా సంబంధిత పోలీస్ సిబ్బందికి సహకరించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / నందిపేట్**



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నందిపేట్ లోని ఉమ్మెడ బ్రిడ్జ్ వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ నిమజ్జన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలు, నిమజ్జన కోసం ఏర్పాటు చేసిన క్రేన్లు, లైటింగ్, వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నందిపేట్ సబ్ - ఇన్స్పెక్టర్‌కు పలు సూచనలు చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని శాంతి యుతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా డీజే లను అనుమతించకూడదని తెలిపారు. ప్రజలు పోలీసు విభాగానికి సహకరించి గణేశ్ నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నందిపేట ఎస్సై జి. శ్యామ్ రాజ్ ఉన్నారు.

## బాధిత కుటుంబాలకి అర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

గథ కొన్నిరోజులుగా కురుస్తున్న బారి వర్షంల వల్ల చందూర్ గ్రామంలోని పలు కాలనీ లో జనవాసాల్లోకి నీరు చేరడంతో చాలవరకు అస్థి నష్టం జరిగింది, విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనిస అవసరలా నిమిత్తం సుమారు 60 కుటుంబాలకు అర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే బి ఆర్ ఎస్పార్టీతరుపునఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో బాన్సువాడ మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మాజీ రైతు బంధు సమన్వయ సమితి అద్యక్షులు డాక్టర్ అంజిరెడ్డి ,మాజీ రాష్ట్ర ఎంపీటీసీ ల ఫోరం అద్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ ,మాధవరెడ్డి,శ్రీను,ప్రశాంత్ రెడ్డి, ఏజాజ్, ప్రవీణ్ యాదవ్,ఆనంద్ గౌడ్, నర్సింహులు, బాన్సువాడ నాయకులు, రాంచందర్, మోచి గణేష్,గాండ్ల కృష్ణ, శివ సూరి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
31-08-2025


## దోమల నివారణకు తక్కువ ఖర్చుతో

# కొత్త ఫాగింగ్ యంత్రం ఆవిష్కరణ..

**ఫాగింగ్ మిషన్ ను ఆవిష్కరించిన**

**మంచిప్ప సెక్రటరీ అభినందించిన డీఎల్పీఓ...**

**అన్ని గ్రామ పంచాయతీల్లో కొనుగోలుకు ఆదేశాలు**





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దోమల నివారణకు తక్కువ ఖర్చుతో కూడిన ఒక వినూత్న ఫాగింగ్ పద్ధతిని నిజామాబాద్ జిల్లా, మోపాల్ మండలం, మంచిప్ప గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆవిష్కరించారు. ఈ కొత్త యంత్రాన్ని శనివారం ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సిఫారం గ్రామ పంచాయతీలో ప్రయోగాత్మకంగా అమలు చేశారు. ఈ కార్యక్రమాన్ని డీఎల్పీవో నాగరాజు, ఎంపీవో మన్మోహన్ శాస్త్రీ పర్యవేక్షించారు. కొత్తగా రూపొందించిన ఈ ఫాగింగ్ యంత్రం ధర కేవలం రూ. 3,000లోపే ఉండటం విశేషం. ఇది దోమల నివారణకు గ్రామ పంచాయతీలు ప్రస్తుతం ఉపయోగిస్తున్న అధిక వ్యయంతో కూడిన యంత్రాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందని డీఎల్పీవో పేర్కొన్నారు. ఈ నూతన యంత్రం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రాంతాన్ని ఫాగింగ్ చేయవచ్చని, తద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధులను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన తెలిపారు. ఈ నూతన ఆవిష్కరణకు మంచిప్ప గ్రామ పంచాయతీ కార్యదర్శిని డీఎల్పీవో అభినందించారు. ఈ ప్రయోగం విజయవంతమైందని, బోధన్ డివిజన్‌లోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈయంత్రాన్ని కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన ప్రకటించారు. ఈ పద్ధతి వల్ల కూలీల ఖర్చు కూడా ఆదా అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ యంత్రం ద్వారా దోమల నివారణలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసినట్టేనన్నారు. ఈ కార్యక్ర మంపై అవగాహన కల్పించేందుకు మండలంలోని పంచా యతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన ఎస్సై మోహన్ రెడ్డి...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ఉపాధ్యాయులు ఖయ్యూమ్ షేక్ అహ్మద్ లకు సర్టిఫికెట్ లను బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి అందచేశారు. ఈ సందర్బంగా ఎస్సై మోహన్ రెడ్డి మాట్లాడుతూ రక్తాధానం వల్ల ఇద్దరి ప్రాణాలను కాపాడే ప్రాణాదాతలు అవుతారని, రక్తదానం చేయడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, రక్తదానం వల్ల అనేక లాభాలున్నాయని, అందుకు యువత ముందుకు రావాలని , సమాజ శ్రేయస్సు కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం రక్తదానం చేసిన ఉపాధ్యాయులను అభినంచారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు, సామాజిక కార్యకర్త అయ్యల సంతోష్, తదితరులు, పాల్గొన్నారు.

## ఎస్‌డిఆర్‌ఎఫ్ బలగాలను అభినందించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి..





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అకాల వర్షం లో వరద బాధితులను ప్రాణాలకు తెగించి కాపాడి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, కలగకుండా విశేష కృషిచేసిన ఎస్ డి ఆర్ ఎఫ్ 17వ బెటాలియన్ బృందానికి శనివారం నాడు బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి పిలిపించుకొని అభినందించారు. ఆపద కాలంలో వారి సేవలు ఎంతో ఉపయోగపడ్డాయని కొనియాడారు. వరదల బీభత్సంలో వారి సేవలు అమోఘం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఆర్ ఎఫ్ సెవెన్ టీన్ బెటాలియన్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలిగి సుఖశాంతులతో విరాజిల్లాలి

**శ్రీ కన్నెమూల గణపతికి అష్టోత్తర పూజ**

**అష్టోత్తర పూజ నిర్వహించిన ఈగ మల్లేశం**

హనుమకొండ,ఆగస్టు30,టైమ్స్ఆఫ్ వార్త:

ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలిగి సుఖశాంతులతో విరాజిల్లాలని శ్రీ విఘ్నేశ్వర స్వామిని వేడుకున్నట్లు కేంద్రఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తెలిపారు. హనుమకొండ 30వ డివిజన్ బాలసముద్రంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేంద్రఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కుటుంబ సమేతంగా శ్రీ విఘ్నేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితులు రేగళ్ల రమేష్ మంత్రోత్సరణలతో గణపతి అష్టోత్తర పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ... గణపతి అష్టోత్తర పూజ చేసినవారికి విఘ్నాలు తొలగి తలపెట్టిన కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని తెలిపారు.



ఈ పూజ కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు సీతారాం రెడ్డి, పొన్నాల రామ్ మోహన్, కన్వీనర్ రవీందర్ రెడ్డి, యూత్ సభ్యులు సతీష్, శ్రీరాం, కళ్యాణ్, సాయిరాం, రాకేష్, అశోక్ రెడ్డి, అరవింద్, మహిళ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని జంగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సార్గు నరేష్ (మూర్తి)శనివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించడం జరిగింది. బిల్లులు సకాలంలో వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, లహరి, గ్రామపంచాయతీ ఈఓ, గుడిసె బాబు, బిక్కనూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ బి, సత్యం , తదితరులుపాల్గొనడం జరిగింది.

## క్రీడలు మానసిక ఉల్లాసన్నిస్తాయి

**క్రీడలను ప్రతి ఒక్కరు ప్రత్సహించాలి :ఎంఈవో**

టైమ్స్ అఫ్ వార్త - నాగారం

శారీరక, మానసికఉల్లాసానిచ్చే క్రీడాలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వర్ధమానుకోట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండలస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో దాతలు డీఎస్పీ సైరెడ్డి వెంకట్‌రెడ్డి, యారాల రాంరెడ్డి, ఈదుల మురళీ, ఈదుల యాదగిరిల సహాకారంతో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మండల స్థాయి క్రీడల్లో అండర్-14 బాలుర కబడ్డీ విభాగంలో ప్రథమ బహుమతి ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, బాలికల విభాగంగాలో కబడ్డీ ప్రథమ బహుమతి కేజీబీవీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, అండర్-17 బాలుర కబడ్డీ విభాగంగా ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, అండర్-14 బాలుర ఖోఖో విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ పసునూర్, అండర్-17 బాలుర ఖోఖో విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ పసునూర్, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, అండర్-14 వాలీబాల్ విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, అండర్-17 విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ నాగారం పాఠశాలలు గెలుపొందినట్లు తెలిపారు. అనంతరం కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్, దాతలు యారాల రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎండీ బురహనొద్దీన్, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ యాకయ్య, ఫిజికల్ డైరెక్టర్‌లు కృష్ణమూర్తి, రమేష్, కలమ్మ, మహేశ్వరి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులున్నారు.

## ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు.. పట్టించుకోని అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలోని జండా గల్లీలో ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు విస్తరించాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో ఇవి ట్రాన్స్ఫార్మర్‌ను పూర్తిగా అల్లుకున్నాయి. ఏవైనా ప్రమాదాలు జరగకముందే తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందనలేదని వారు వాపోతున్నారు. వర్షాకాలం కావడంతో మొక్కలు మరింత పెరిగే అవకాశం ఉందని గ్రామస్థులు హెచ్చరించారు.

## నిజాంసాగర్ ప్రాజెక్ట్ సందర్శించిన మాజీ ఎంపీటీసీ శ్రావణి దేవేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ




చారిత్రాత్మక నిజాంసాగర్ ప్రాజెక్టును మాజీ ఎంపీటీసీ పెద్దపట్లోల శ్రావణి దేవేందర్ రెడ్డి సందర్శించారు. ప్రాజెక్టు నిండుకొని 10 గేట్లు తెరవడం రైతులకు వరప్రదాయిని అని ఆమె పేర్కొన్నారు. రెండు పంటలకు సమృద్ధిగా నీరు అంది, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రాజెక్టు గేట్లు తెరవడంతో సందర్శకుల తాకిడితో నిజాంసాగర్ కిటకిటలాడుతోంది. పార్కు ప్రాంతం అహ్లాదకర వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్శనలో పెద్దపట్లోల దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, విజయమ్మ, మాజీ మజీద్ సెక్రటరీ సయ్యద్ మంజూరు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి ప్రోత్బలంతో తప్పుడు ఫిర్యాదు !

**క్షమాపణలు తెలిపిన ఫిర్యాదారుడు దండుగుల కృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం



ఆ విలేకరి ప్రోత్బలంతోనే పోలీస్ స్టేషన్ లో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ పై తప్పుడు ఫిర్యాదు చేశానని దండుగుల కృష్ణ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో గత కొన్ని రోజులుగా మట్టి తరలిస్తున్న దండుగుల కృష్ణ, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ పై శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయంపై బహిరంగా క్షమాపణలు చెప్పారు. ఈ సందర్బంగా కృష్ణ మాట్లాడుతూ తను చేసిందంతా అసత్య ఆరోపణలని, తన ఫిర్యాదుని వెనక్కి తీసుకోవడం జరిగిందన్నారు. ఓ విలేకరి ప్రోత్బలంతో ఫిర్యాదు చేశానన్నారు. తాను ఉద్దేశ పూర్వకంగా చేయలేదని, ఇలాంటి అసత్య ఆరోపణలు ఇంకెప్పుడూ చేయనని అందరికి సమక్షంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ కు బహిరంగ క్షమాపణ కోరుతున్నానని తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999